# యండమూరి వీరేంద్రనాథ్



# 13-14-15

# 13-14-15

యండమూరి వీరేంద్రనాథ్

Kinige

13-14-15

By :
YANDAMOORI VEERENDRANATH
36, U.B.I. Colony,
Road No. 3, Banjara Hills,
HYDERABAD – 500 034
Ph. 924 650 2662
yandamoori@hotmail.com
yandamoori.com

SARASWATHI VIDYA PEETAM,
Kakinada - Samalkot Road,
MADHAVAPATNAM,
E.G.Dist. (A.P.)

Publishers :
NAVASAHITHI BOOK HOUSE
Eluru Road, Near Ramamandiram,
Vijayawada - 520 002.
Ph : 0866 - 2432 885
E-mail : navasahithi@sancharnet.in

This book is digitized and brought to you by KINIGE

© Author

© Yandamoori Veerendranath

This digital book is published by -

కినిగె డిజిటల్ టెక్నాలజీస్ ప్రయివేట్ లిమిటెడ్.

సర్వ హక్కులూ రక్షించబడ్డాయి.

All rights reserved.

No part of this publication may be reproduced, stored in a retrieval system or transmitted in any form or by any means electronic, mechanical, photocopying, recording or otherwise, without the prior written permission of the author. Violators risk criminal prosecution, imprisonment and or severe penalties.

# 13-14-15

''**నీకు తెలుసా?** అర్ధరాత్రి సముద్రం మాట్లాడుతుందని?

ఆ సాగర ఘోషలో నా హృదయం వినపడుతుంది!

నాలాగే సముద్రం కూడా ఒంటరిది. ఆకాశంలా నువ్వు దూరంగా వున్నంతసేపూ!

సముద్రంలాటి నిశ్శబ్దం. కాటుకలాంటి చీకటి. ప్రపంచమంతా భయం కౌగిలిలో అభద్రతాభావంతో మగత నిద్రలో ఉలిక్కిపడుతూ నిద్రపోతున్నప్పుడు, సరుగుడు చెట్ల మధ్య వెన్నెల కిరణంలా నీ జ్ఞాపకం పాకుతూ వచ్చేది. ఆ జ్ఞాపకంతో నేనొక్కదాన్నే ఆనందంగా వుండేదాన్ని. ప్రపంచాన్ని చూసి జాలిపడేదాన్ని.

కానీ 'ఆనందానికి' నేనంటే మొహం మొత్తినట్టుంది.

అందుకే ఈ హేమంత సాయంత్రం చలికి వొళ్ళు చెరుకు విల్లయిన వేళ నీ వెచ్చటి ఉనికి కోసం నా కన్నీటి చినుకు సుళ్ళు తిరుగుతోంది.

బ్రతకడం వేరు. జీవించడం వేరూనట. మనం జీవించడం మానేసి బ్రతకటం ప్రారంభించి ఎన్నాళ్ళయిందో. భార్యాభర్తల మధ్య ఎప్పటికీ పెళ్ళికాని ప్రేమికుల మధ్యవుండే ఆకర్షణ మిగిలి వుండాలంటే ఒకర్నొకరు మనస్ఫూర్తిగా నమ్మాలి. నిరంతరం మాటల వారధి వుండాలి. నిర్లిప్తత వాగులా పొంగి ఆ వారధని కూల్చెయ్యకూడదు.

హృదయం గది నిండా బాధ బురద పేరుకుపోకుండా నిరంతరం ప్రక్షాళన చేయడానికి కన్నీటిని ఇచ్చాడు భగవంతుడు. ఈ పెళ్ళి అనే వ్యవస్థలో ఏదో లోపం వుంది కాబట్టే చాలా మంది స్త్రీలు రాజీ పడడాన్నీ, చాలా మంది పురుషులు ఎస్కేపిజాన్నీ తమ జీవితంగా మార్చుకుని బ్రతుకుతున్నారు. దేహావసరాలు తీర్చుకోవటమే జీవితం అనే అభిప్రాయానికి మనిద్దరం బలవంతంగా తోయబడ్డాం. ఒకరికొకరు ఏమీ కాకుండా ...... కేవలం భార్యాభర్తలమై ...... హాహ్ నవ్వొస్తోంది నాకు.

నువ్వరుస్తావ్. నేను మొండికేస్తాను.

నువ్వు తోసేస్తావ్. నేను లాగేస్తాను.

నువ్వటంటే నేనిటు ...... పడుకుందామని పోట్లాడుకుంటాం.

నువ్వు అవునంటావ్. నేను కాదంటాను.

నువ్వు సరేనంటావ్. నేను వద్దంటాను.

నువ్వు గుర్రుమంటావ్, నేను కీచుమంటాను.

నువ్వు గిల్లుతావు. నేను కొరుకుతాను.

ప్రేమ రాగమా అది? వలపు తాళంతో ప్రతిరోజు 'నేన్నిన్ను ప్రేమిస్తున్నాను' అని మన పద్ధతిలో చెప్పుకునే పాట కదూ అది? ఎక్కడికి వెళ్ళిపోయింది ఆ పాట? ఏ కొండల వెనకాలకో, ఏ అరణ్యాల్లోకో పారిపోయినట్టుంది. కదూ.

అన్ని బంధాల్లోకీ భార్యాభర్తల బంధం గొప్పదంటారు. కాదు కానే కాదు. దానికన్నా ఒక పాపకి తన లక్కపిడతల మీదవున్న అనుబంధం గొప్పది. కనీసం

నాలుగు సంవత్సరాల పాటైనా వాటితో ఆడుకుంటుంది. నేనేమో నీకు నాలుగు నెలలకే బోరు కొట్టేసాను.

పెళ్ళయిన కొత్తలో ఎంత బావుండేవాళ్లం మనం. నువ్వలా బయటకు వెళ్ళినప్పుడల్లా నా మెదడు మూల అల్మైరాలోంచి నీ ఆలోచన్ల దారపు వుండ బయటకు తీసి తిక్కతిక్కగా దాన్ని చిక్కుపట్టించి 'అరెరె' అని దాన్ని తిరిగి సరి చేయబోయి మరింత గజిబిజి చేసి ఉక్రోషంతో ఏడుపు బిగపట్టుకుంటున్నప్పుడు......

అప్పుడు నువ్వొచ్చి నా చిక్కుల్ని నీ చేతిలోకి తీసుకుని విడదీసి సరి చేసి వాటిని యధాస్థానంలో పెట్టేసి నావైపు ఓదార్పుగా చూసేవాడివి. (ఆ ఓదార్పులో కాస్త గర్వం కూడా వుంటుందనుకో).

ఒక్క ఉదుటున నిన్ను చుట్టేసిన నాకు, మెదడు అల్మైరా మూతబడిపోయి శరీరపు అరలన్నీ తెరుచుకునేవి.

నువ్వు లేనప్పుడు నా మంచం భూప్రపంచమంత విశాలం. నువ్వున్నప్పుడు నా శరీరం భూమిని మోసే అట్లాస్‌తో సమానం.

కారు ఆగిపోతే అంతా విప్పి ఏ పార్టు పాడయిందో కనుక్కోవచ్చు. బంధం పాడయితే ఏ పాయింట్ దగ్గర పాడయిందో ఎలా తెలుసుకోవడం? అసలు నేనెలా వుంటే బాగుంటుంది నీకు? పోనీ చెప్పు నేనలా మారతాను.

అసలు...... తప్పు నాదేనా? నిజంగా నాదేనా. ప్రతి సాయంత్రం నీ స్నేహితుల్తో....."

# 2

**ట్రింగ్... ట్రింగ్..** కాలింగ్ బెల్ మ్రోగింది.

ఆమె డైరీ వ్రాయడం ఆపి దాన్ని బట్టల కింద పెట్టేసి వెళ్ళి తలుపు తీసింది. అతను లోపలికి వచ్చాడు. తలుపు మీద రెండోసారి కొట్టకుండానే ఆమె తీయడం చూసి "పడుకోలేదా ఇంకా?" అని  అడిగాడు.

ఎంతమంది భర్తలు ఎన్ని అర్ధరాత్రులు తన భార్యల్ని ఇదేప్రశ్న అడిగివుంటారీ దేశంలో?

"ఇంకా కొద్దిరోజులు పోవాలి. నువ్వు ఆలస్యంగా వొస్తే నిద్రలోంచి మేలుకొని ఆవలిస్తూ వచ్చి తలుపు తీయటానికి నేనింకా కొంత రాటు దేలాలి" అనుకుంది.

అతడు భోజనానికి కూర్చున్నాడు. ఆమె పక్కన కూర్చుంది. అతడు భోజనం చేసేటప్పుడు మాట్లాడడు. నిశ్శబ్దంగా తినటం ముగించి వెళ్ళి పక్కమీద చేరాడు. ఆమె గిన్నలు సర్ది వచ్చేసరికి అతడు పేపరు చదువుకుంటున్నాడు. ఆమె

వెళ్ళి పక్కన పడుకుని కళ్ళు మూసుకుంది.

అతను స్పోర్ట్స్ పేజీ కూడా చదివేసి... పేపరు పక్కన పడేసి... పక్కకు తిరిగి మీద చెయ్యేసి... దగ్గరకు లాక్కుంటే, అదోరకమైన నిర్లిప్తత మనసంతా కమ్మేసి..

...జీవితానికి అర్థం మనం జీవిస్తేనే తెలుస్తుంది. మరణానికి అర్థం మన దగ్గరి వాళ్ళు మరణిస్తేనే తెలుస్తుంది.... ప్రేమకి అర్థం మనం ప్రేమిస్తేనే తెలుస్తుంది. 'రొటీన్'కి అర్థం మన దగ్గర వాళ్ళ ప్రవర్తన వల్ల తెలుస్తుంది.

ఒకప్పుడు... సాగర మథనంలో పుట్టిన అమృతం కన్నా.... మన అధర మథనంలో ఉబికిన సుధ.... మధురంగా వుండేది.

కళ్ళు అరమోడ్పులు అవగా, కాళ్ళే పైకి లేచి కైమోడ్పులు చేసేవి.

నువ్వు అనేవాడివి గుర్తుందా? మనకిష్టం లేని వ్యకితో రతినైనా సాగించవచ్చుగాని పెదవులమీద ముద్దాడలేమని..... పెదవులతో పెదవులు కలిపి ముద్దాడాలంటే ఎంతో ఇష్టం వుండి తీరాలనీ.... లేక పోతే మొహం తిప్పేసుకోవాలనిపిస్తుందనీ.....!! మనం ప్రేమగా ఒకర్నొకరం ముద్దు పెట్టుకుని ఎంత కాలమైంది? విషాదకరమైన వాస్తవం ఏమిటంటే, మామూలు సమయాల్లో ఎలాగూ లేక పోయినా, కనీసం తమకంలోనైనా ముద్దు పెట్టుకునేవాడివి. ఇప్పుడదీ మానేసేవు.

పెదవి అంచున నాలుక కొన మీటితే వినిపించే ముద్దు శబ్దపు మోహనరాగం, ఒకప్పుడు మన ఇంటి వంటింటితోసహా ప్రతిగదిలోనూ వినిపించేది. ఇప్పుడు పడగ్గదిలో – నిరాసక్త మైన మృదంగనాదమే తప్ప మరేమీ లేదు.

... అతను అటు తిరిగి పడుకున్నాడు. ఆమె పైకప్పుకేసి నిర్లిప్తంగా చూస్తూ వుండిపోయింది.

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/kbook.php?id=1498**

* * *

**Read other books of Yandamoori Veerendranath @**

http://kinige.com/kbrowse.php?via=author&id=355